ప్రజాశక్తి

ఆదివారం 24 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మీడియా మాట్లాడుతున్న డిసిపి రజిత

వార్త మెయిన్‌లో

'చలో రాజమండ్రి' నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దు వద్ద విస్తృత పోలీసు బందోబస్తు

ఉత్సాహంగా 'శారద' ఫ్రెషర్స్ డే వేడుకలు

వార్త 8లో

జ్యోతి ప్రజ్వలనలో ఇస్రో శాస్త్రవేత్త పి.సునీల్, వైఎస్ఆర్ వర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డి, కళాశాల చైర్మన్ రమేష్‌బాబు, ఎమ్‌డి శారదాదేవి, జిఎం జివి.రావు తదితరులు

సీజనల్ వ్యాధులు విజృంభణ

పెరుగుతున్న విష జ్వరాలు, టైఫాయిడ్, అతిసార

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది. వర్షాలకు పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండి దోమలు పెరగడంతోపాటు కలుషిత నీటి సరఫరా తదితర కారణాలతో విష జ్వరాలు, డయేరియా (అతిసార), టైఫాయిడ్, డెంగీ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దీంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడింది.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో తరచూ కురుస్తున్న వర్షాలతో పల్లపు ప్రాంతాల్లో, ఖాళీ నివాస స్థలాల్లో నీరు నిల్వ ఉండిపోతోంది. తద్వారా దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో మచిలీపట్నం, గుడివాడ, పెడనతోపాటు విజయవాడ సమీపంలోని పెనమూలూరు, ఉప్పులూరు, కంకిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో డెంగ్యూ కేసులు నమోదుకావడం ఆందోళన కలిగిస్తోంది. డెంగీ నిర్ధారణ ఎలీసా పరీక్షలు మచిలీపట్నం, గుడివాడ ఆసుపత్రుల్లో మాత్రమే నిర్వహిస్తున్నారు. ప్రయివేటు ల్యాబ్‌లో పరీక్షలను పరిగణలోకి తీసుకోవడం లేదు. ఈ క్రమంలోనే మచిలీపట్నంలో 15, పెడనలో 4, గుడివాడలో 2, విజయవాడకు సమీపంలోని పెనమలూరు, ఉప్పులూరు, కంకిపాడు పిహెచ్‌లతోపాటు జిల్లాలోని ఇతర పిహెచ్‌సిల్లో సుమారు 50 వరకు డెంగ్యూ కేసులు నమోదుకావడం ఆందోళన కలిగిస్తోంది. జ్వరాలకు సంబంధించి ప్రభుత్వాస్పత్రుల్లో నమోదైన కేసులనే వైద్య ఆరోగ్యశాఖ పరిగణలోకి తీసుకోంటోంది. జూన్ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు జ్వరాల కేసులు 6,210, డయేరియా కేసులు 437, టైఫాయిడ్ కేసులు 810 నమోదయ్యాయి. జూన్, జూలై, ఆగస్టు నెలలతో పోల్చుకుంటే సెప్టెంబర్లో జ్వరాలు, టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. ప్రయివేటు ఆస్పత్రులు, ఆర్ఎంపిల వద్ద చికిత్స అందుకునే వారి సంఖ్యను చూస్తే ఈ లెక్కలకు అనేక రెట్లు అధికంగా ఉంటుంది.

వ్యాధులపై ప్రజలకు అవగాహన

జిల్లా మలేరియా అధికారి బి.రామారావు

దోమల వాప్తి కారణంగానే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, ఫైలేరియా (బోధకాలు) తదితర వ్యాధులు ప్రబలుతాయి. జిల్లాలో మలేరియా, ఫైలేరియా కేసులు లేవు. డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. ఎఎన్ఎంలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలి. దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు (ఎల్ఒలు) చేయిస్తున్నాం. కుండలు, రుబ్బురోలు, ఫ్లాస్టిక్ డబ్బాలు, ఇంటి లోపల ఉండే మనీ ప్లాంట్లు, ఫ్లవర్ వాయిజ్‌ల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలి. నిల్వ ఉన్న నీటిలోని లార్వాను వెంటనే మట్టిలో వంచివేయాలి. ఫ్రైడే, డ్రైడేగా పాటించాలి.

ఆసుపత్రులన్నీ వ్యాధి పీడితులతో కిటకిటలాడుతున్నాయి.

నీటి కాలుష్యంతో టైఫాయిడ్, డయేరియా

నీటి, ఆహార కాలుష్యం కారణంగా డయేరియా, టైపాయిడ్ వ్యాపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని వాటర్ సప్లయ్ స్కీంల ఫిల్టర్ బెడ్లు కొన్ని ప్రాంతాల్లో పాడైపోయినా పట్టించుకోకపోవడం. పైప్‌లైన్ల లీకులకు సకాలంలో మరమ్మతులు నిర్వహించకపోవడం తదితర కారణాలతో జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లో మూడు నెలల 15 రోజుల వ్యవధిలోనే 810 టైఫాయిడ్, 437 డయేరియా కేసులు నమోదయ్యాయి.

జూన్ నుంచి సెప్టెంబర్ 15 వరకు ప్రభుత్వాస్పత్రులు, పిహెచ్‌సిల్లో కేసులు

వ్యాధులు	జూన్	జూలై	ఆగస్టు	సెప్టెంబర్	మొత్తం
జ్వరాలు	1,505	1,670	1,719	1,325	6,210
అతిసార	0,143	0,119	0,134	0,041	0,437
టైఫాయిడ్	0,094	0,204	0,279	0,233	0,810

'విద్యుత్...మరో కొత్త రకం బాదుడు'లో వాస్తవం లేదు

ఎపిసిపిడిసిఎల్ చైర్మన్, ఎమ్‌డి జనార్ధన రెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ : 'విద్యుత్...మరో కొత్త రకం బాదుడు' శీర్షికతో ప్రజాశక్తి ఎన్‌టిఆర్ జిల్లా ఎడిషన్లో ఈనెల 21వ తేదీన ప్రచురితమైన వార్తలో వాస్తవం లేదని సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిసిపిడిసిఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జె.పద్మ జనార్ధన రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రచురించిన సర్వీసు నెంబర్లలోనూ తేడాలు ఉన్నాయని తెలిపారు. తమ సిబ్బంది ఎవరూ అధికంగా బిల్లులు వసూలు చేయలేదని పేర్కొన్నారు. ఎపిఇఆర్‌సి ఆదేశాల మేరకే 2021 ఆగస్టులో వినియోగించిన విద్యుత్ యూనిట్లకు ఇంధన సర్దుబాటు ఛార్జీలను మాత్రమే కలిపి వసూలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు, డిమాండ్ నోటీసుల్లో పారదర్శకంగా వ్యహరిస్తున్నామని పేర్కొన్నారు.

అందుకే అధికంగా విద్యుత్ బిల్లులు

షేర్ మహమ్మద్‌పేట లైన్‌మెన్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎఫ్ఎఫ్‌పిపిసిఎ, ఐఎఫ్ఎఫ్‌సిఎ లకు సంబంధించి గత నెల ఆరో తేదీ వరకు తీసిన విద్యుత్ బిల్లులో కలవలేదని, అయితే ఇది 7వ తేదీన తీసిన బిల్లులో కలిసిందని జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్‌పేట గ్రామ విద్యుత్ లైన్‌మెన్ ఎం.నాగేశ్వరావు తెలిపారు. దీంతో వినియోగదారులు తమకు విద్యుత్ బిల్లుకన్నా అదనంగా డబ్బులు తీసుకుంటున్నట్లు భావిస్తున్నారని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల నుండి అదనపు విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నట్లు తెలుసుకున్న సిపిఎం సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులుకోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్ మియా, మీరా సాహెబ్, ఎస్ రామనాథం, పలువురు వినియోగదారులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లైన్‌మెన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ వినియోగదారుల సౌలభ్యం నిమిత్తం గ్రామంలో గల 2,600 విద్యుత్ కలెక్షన్లకు సంబంధించిన బిల్లులను తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రతి నెలా రెండో తేదీ నుండి 9వ తేదీ వరకు బిల్లులు తీస్తామని తెలిపారు. ఇది ఒక్క షేర్ మహమ్మద్ పేట గ్రామానికో, మండలానికో, జిల్లాకో సంబంధించిన విషయం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం ఉందని తెలిపారు.

నిరవధిక సమ్మెకు వెళతాం

మున్సిపల్ కార్మికుల ధర్నాలో కాశీనాథ్ హెచ్చరిక

ప్రజాశక్తి - విజయవాడ : కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న ఆప్కాస్ కార్మికులందరికీ ఆదివారం పుల్ డే సెలవు మంజూరు చేయకపోతే వచ్చే నెల 9 నుంచి నగర వ్యాప్తంగా పని బంద్ చేసి, నిరవధిక సమ్మెలోకి కార్మికులు వెళ్లడం జరుగుతుందని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ తెలిపారు. విఎంసిలోని ఆప్కాస్ కార్మికులందరికీ పుల్‌డే సెలవు మంజూరు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఎంసి ప్రధాన కార్యాలయం వద్ద ఆప్కాస్ కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఆదివారం పుల్‌డే సెలవు మంజూరు చేయాలని, పని భారం తగ్గించాలని, పర్మినెంట్ చేయాలని కార్మికులు చేసిన నినాదాలు మారుమోగాయి. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ తపునున ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళికి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా

కాశీనాథ్ మాట్లాడుతూ... కార్మికులు చేసిన అనేక ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో ఆప్కాస్ కార్మికులందరికీ పుల్‌డే సెలవు ఇస్తామని స్వయంగా నగర కమిషనర్ ఇచ్చిన హామీని అమలు చేయించుకోవడానికి, మరోసారి కార్మికులు ఆందోళన చేయాల్సి రావడం అత్యంత దారుణమని, కార్మికుల పట్ల అధికార వైసిపి, అధికారులకున్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలుస్తుందన్నారు. ఇప్పటికయినా పాలకవర్గం, అధికారులు ముందుకు వచ్చి కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా ఆదివారం నాడు పుల్‌డే సెలవు సత్వరమే మంజూరు చేయకపోతే వచ్చే నెల 9 నుంచి నగర వ్యాప్తంగా పనులను స్తంభింపచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్.జ్యోతిబాస్ ,పార్క్ సెక్షన్ కన్వీనర్ టీ.చిన్నా, నగర ఉపాధ్యక్షురాలు టి.తిరుపతమ్మ, జే.విజయలక్ష్మి, గార్లపాటి లక్ష్మి,టి.బుజ్జి, కొన అప్పారావు,శ్రీను,వెంకట్రావ్, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్ పాల్గొన్నారు.

29న 'వాహన మిత్ర' విడుదలకు సిఎం రాక

విద్యాధరపురం షాదీఖానాలో ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈనెల 29న వైఎస్సార్ వాహన మిత్ర పథకం ఐదో విడత లబ్ధి విడుదల కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్, జగన్ మోహన్ రెడ్డి హాజరు కానున్న దష్ట్యా అన్ని ఏర్పాట్లూ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని శాసన మండలి సభ్యులు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త తలశిల రఘురాం, జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని విద్యాధరపురం షాదీఖానాలో జరిగే ఈ కార్యక్రమానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్, రెవిన్యూ, రవాణా తదితర శాఖల అధికారులతో వారు సమీక్షించారు. సభా వేదిక ఏర్పాట్లు, రూట్ మ్యాప్ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు తక్కువ సమయం ఉన్నందున అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఏర్పాట్ల పరిశీలనలో శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిసిపి విశాల్ గున్ని, డిటిసి పురేంద్ర పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన దృశ్యం

దళితుల సమస్యల పరిష్కారానికి 'రక్షణ యాత్ర'

చందర్లపాడులో మాట్లాడుతున్న హస్సాన్

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : దళిత రక్షణయాత్రలో భాగంగా 59వ డివిజన్‌లో వివిధ దళిత ప్రాంతంలో పర్యటించింది. ఎంకె బేగ్ స్కూల్ ఎస్‌సి ప్రాంతం, ఎస్‌టి కాలనీ, బజయ్యవీధి ఎస్సీ ప్రాంతం, రాజుగురు సెంటర్లలో కెవిపిఎస్ సెంట్రల్ కమిటీ పాదయాత్రగా దళిత ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతాల్లో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్రమాల్యాద్రి దక్షిక్ మాస్టిన్ కమ్యూనిటీ మహిళలు ఇళ్లపట్టాలు ప్రభుత్వం ఇవ్వటంలేదని చెప్పారు. కార్పెంటరీ వత్తి అభివద్ధి పర్యుకోను ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడం లేదని వాపోయారు. మాల్యాద్రి ఈవిధమైన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29 వ,తేదీ విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే మహా ధర్నా కు, అందరు రావాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈ దళిత రక్షణ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్తంగా దళిత, వ్యవసాయ కూలీల సమస్యలు ప్రభుత్వ దృష్టి తెచ్చేందుకు యాత్రలు జరుగుతున్నయ్య న్నారు. -డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్ ఈక్రింది డిమాండ్లను దళిత ప్రాంతాల్లోని ప్రజలకు వివరించారు. ఎస్‌సి. ఎస్‌టి. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలను అన్ని స్థాయిల్లో ఏర్పాటు చేసి. సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించాలి కమిటీల్లో పనిచేసే సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ జి అరుణ. సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.శ్రీనివాస్ జి.ప్రసన్నరావు,సెంటర్ సిటీ నాయకులు పాల్గొన్నారు. **వీరులపాడు :** దళిత రక్షణ యాత్రలో భాగంగా వీరులపాడు మండలలో బోడవాడ, జమ్మవరం, గోకరాజుపల్లి, వెల్లంకి, కొణతాలపల్లి, వి.అన్నవరం, దొడ్డదేవరపాడు, వీరులపాడు, జుజ్జూరు గ్రామాల్లో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి సనబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్ఠంగా అమలు జరపాలి, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు జరపాలి, అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని ఈ నెల 29న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో పరిపాలన అధ్వానంగా తయారైందని దళితుల హక్కులు ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం వీరులపాడు మండల కార్యదర్శి చాట్ల.రవి, మంగలపూడి. సుందరరావు పాల్గొన్నారు. **చందర్లపాడు :** దళిత రక్షణయాత్రలో భాగంగా చందర్లపాడు గ్రామంలో కరపత్రాలు పంపిణీ ఇంటింటి ప్రచారం జరిగింది. అనంతరం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చందర్లపాడు మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎస్.కె హస్సాన్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని పటిష్ఠంగా అమలు జరపాలి. ఈ నెల 29న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు దేశంలో, రాష్ట్రంలో పరిపాలన అధ్వానంగా తయారైందని దళితుల హక్కులు ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని వారు విమర్శించారు. అనేక సంవత్సరాలుగా దళితులు సామాజికన్యాయం కోసం రోడ్డెక్కుతున్న వారికి న్యాయం జరగటంలేదని ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సందిపోగు లింగయ్య, డప్పు కళాకారులు కొమ్ము కూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వీరులపాడులో...

సింగ్‌నగర్‌లో...

అభివృద్ధి పనుల పరిశీలన

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివద్ధి నిర్మాణపు పనులను శనివారం రాష్ట్ర దేవదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ తువర్ల శ్రీనివాసరావు పరిశీలించారు. దేవస్థానం వద్ద 13 కోట్ల రూపాయల అభివద్ధి పనులను ఆలయ చైర్మన్ చెన్నకేశవరావు, ఈఈ వైకుంఠరావు, ఎఇ రాజులతో కలిసి పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఇ తిరుమలేశ్వరరావు ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కష్ణమోహన్ ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ అభివద్ధికి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కొండాపూర్‌కు చెందిన బొర్రా సాంబశివ రావు 11,116/ రూపాయల విరాళాన్ని ఆలయ చైర్మన్, చెన్న కేశవ రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ పథకాలు అందాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామంలో లెప్రా సొసైటీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట కుష్టు వ్యాధి గ్రస్తుల సంఘం ఆధ్వర్యంలో కుష్టి వ్యాధిగ్రస్తులు రోజువారీ ఎదుర్కొనే సమస్యలు, ప్రభుత్వం నుండి అర్హులైన వారికి పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు, మెడిసిన్, క్రిప్ బ్యాండేజ్ లు, దోమ తెరలు అందేలా చేయాలని అవసరం అయిన వారికి ఆపరేషన్లు ఉచితంగా చేయించాలని శనివారం మండల పరిషత్ అధికారి ఏ.రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు, నాణ్యమైన విద్యను అందించాలని ఎంఇఒ బి.బాలాజీ సిబ్బందికి సూచించారు. కంచికచర్ల మండలం మోగులూరు గ్రామంలో మండల పరిషత్ పాఠశాలను శనివారం సందర్శించారు. పాఠశాలకు విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల పనితీరు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిని, నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందజేయాలని సిబ్బందికి సూచించారు.

ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులతో పేదలకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా వస్తుందని నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ బీమా పథకంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో శనివారం నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు పాల్గొని వైద్య, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ వైద్య సేవలను ప్రజల వద్దకే తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భవః పేరుతో సరికొత్త కార్యక్రమం శ్రీకారం చుట్టిందని తెలిపారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని ఆయుష్మాన్ భవ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జగ్గయ్యపేట మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భవ ద్వారా పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రము నందు వారానికి ఒకసారి ఆరోగ్య మేళా నిర్వహించి పేదలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించే దిశ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రావ్, డాక్టర్ హరీష్, సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కాలవ రమాదేవికి పలువురి నివాళి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మాజీ సర్పంచ్, కాలవ సీతారామయ్య కోడలు, వైసిపి నాయకులు కాలవ నాగేశ్వరరావు సతీమణి కాలవ రమాదేవి (55) మతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆమె విజయ వాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 21న గురువారం మతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని శనివారం కంచికచర్లలో స్వగహానికి తరలించారు. ఆమెకు భర్త నాగేశ్వరరావు, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కాలవ రమాదేవి భౌతిక కాయానికి ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్, కెడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ తూర్పు వైసిపి ఇన్చార్జి దేవినేని అవినాష్, వైసిపి

వేడుకలు అన్నదానాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గ్రామంలో కాపుల బజారులో వినాయక పూజ వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చట్ల రాబర్ట్, మండల పార్టీ అధ్యక్షులు బోలగాని తిరుపతి రావు ,పాల్గొన్నారు. **భవానీపురం :** విజయవాడ సివిఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలోని అస్త్ర అపార్ట్‌మెంట్‌లో జరిగిన వినాయక చవితి వేడుకలు శనివారంతో ముగిశాయి. వినాయకుని ఐదు కిలోలు లడ్డును ఉత్సవ కమిటీ సభ్యులు బహిరంగ వేలం నిర్వహించగా లడ్డుని విరాళంగా ఇచ్చిన దంపతులు ఎన్. రవికుమార్, నీలిమ దంపతులు రూ. 5 వేలకు వేలంలో దక్కించుకున్నారు. ఈ దంపతులను నిర్వాహకులు శాలువతో సత్కరించారు. ఈ వేడుకల్లో తమవంతు సహకారాన్ని అందించిన బంకా నరేంద్ర కుమార్-లక్ష్మి, భగుమళ్ల శ్రీనివాస్- శ్రీసుమలత, వేములనాగ వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు (సుబ్బారావు). బాలాత్రిపురసుందరి (రాధ) దంపతులకు అపార్ట్‌మెంట్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. పూజారి బూరుగుల సాయి మహేష్‌శర్మ పూజాదికాలు నిర్వహించారు. అన్నదాన మహాదానమని 45వ డివిజన్ వైఎస్ఆర్‌సిపి కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య తెలిపారు. 45వ డివిజన్‌లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల కార్యక్రమంలో శనివారం కార్పొరేటర్ మాధురీ లావణ్య, మైలవరపు కృష్ణ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో బాలగణేష్ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహ ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పండ్లు లడ్డు వేలం కార్యక్రమాలు నిర్వహించారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ శ్రామిక నగర్ (కొత్తగేటు)లో శ్రీ దుర్గా గణేష్ కమిటీ నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకల్లో భాగంగా శనివారం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు స్వయంగా వడ్డన చేశారు.

కట్టలేరు వంతెన నిర్మించాలంటూ చలో అసెంబ్లీ

ప్రజాశక్తి - గంపలగూడెం గత ఐదేళ్లనాడు కూలిన కట్టలేరు వంతెనను నేటికీ పాలకులు నిర్మాణం చేపట్టలేదని గంపలగూడెం మండల సిపిఎం తెలిపింది శనివారం గంపలగూడెం తోట మూలల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. వంతెన వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ జె చారి, జానపాటి వెంకటేశ్వరరావు, ఎన్ సత్యంబాబు, మల్లవరపు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇరవై సెకన్లలో ఒకరికి బ్రెయిన్ స్ట్రోక్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : "బ్రెయిన్ స్ట్రోక్తో భారతదేశంలో ఏటా 18లక్షల మంది గురవుతున్నారని, ప్రతీ 20సెకండ్లకి ఒకరికి బ్రెయిన్ స్ట్రోక్‌కి గురవుతున్నారని, బ్రెయిన్ స్ట్రోక్ గురించి అవగాహన ఉన్నట్లయితే ఇంతమంది గురి అవడం ఉండదు" అని ప్రముఖ న్యూరాలజిస్ట్ డా॥డి.రాజేశ్వరి పేర్కొన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె "బ్రెయిన్ స్ట్రోక్" అంశంపై ఆమె మాట్లాడారు. మెదడులోని రక్తనాళాల్లో రక్తపు గడ్డలు అడ్డు ఏర్పడటం వల్ల గాని, రక్తనాళాలు చిట్లడం వల్లగాని బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందన్నారు.

పలుచోట్ల దీక్షలు... నిరసనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పశ్చిమ టిడిపి నాయకులు ఎంఎస్.బేగ్ సారథ్యంలో శనివారం 10వ రోజు పశ్చిమ టిడిపి కార్యాలయం నందు 41వ డివిజన్ అధ్యక్షులు షేక్ సుభాని ,కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ కుటుంబసభ్యులతో రిలే నిరాహార దీక్షలు జరిగాయి. **జగ్గయ్యపేట:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు అధ్యక్షతన జరిగిన దీక్షలో వత్సవాయి మండలం మంగొల్లు గ్రామం నుండి మన్నె నారాయణరావు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లం పురుషోత్తం ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు దీక్షలో కూర్చున్నారు. వారికి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ నిమ్మరసం అందజేసి దీక్షను విరమింప చేశారు. **ఇబ్రహీంపట్నం:** ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు కోసం కోట్లాది మంది సంఘీభావం తెలుపుతూ, మద్దతు ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. చంద్రబాబుకు తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం అంటూ కొండపల్లి మున్సిపాలిటీ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు తొమ్మిదవ రోజు చేరుకున్నాయి. దీక్షా శిబిరంలో కూర్చున్న తెదేపా నేతలకు జనసేన మైలవరం నియోజకవర్గం ఇంఛార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) జనసైనికులతో కలిసి వచ్చి మద్దతు తెలిపారు.రిలే దీక్షల్లో టిడిపి, జన సైనికులు కూర్చుని చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు సంఘీభావం తెలిపారు **వన్‌టౌన్ :** శనివారం తెలుగుదేశం పశ్చిమ కార్యాలయం (బుద్ధ వెంకన్న కార్యాలయం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు మాట్లాడుతూ 15 రోజులుగా నిజాయితీ పరుడైన చంద్రబాబును అక్రమంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించారని విమర్శించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు రాజగిరి అశోక్, మాచర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** టిడిపి ముస్లిం మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో తిరువూరు జైబావి సెంటర్లో పలువురు ముస్లింలు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. **నందిగామ :** నందిగామ రైతుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేస్తున్న నిరసన దీక్షా శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో కలిసి సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం 11వ రోజు దీక్ష చేస్తున్న మైనార్టీ సంఘాల నేతలకు నిమ్మరసం ఇచ్చి వారితో దీక్ష విరమింప చేశారు. ఉదయం దీక్షలను తంగిరాల సౌమ్య ప్రారంభించారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి వత్సవాయి : ఈనెల 25న విజయవాడ అలంకార్ సెంటర్లో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు వత్సవాయి మండల సిఐటియు మండల కార్యదర్శి బి రాము కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తాం అన్న ప్రభుత్వం హామీ అమలు చేయలేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డిమాండ్ చేశారు.

చట్టాల పట్ల అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - నందిగామ : చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని నందిగామ అదనపు న్యాయస్థానం అడిషనల్ జడ్జి షేక్ రియాజ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నందిగామ సబ్ జైలులో నందిగామ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీల సమస్యలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని పేర్కొన్నారు చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు, జైలు సూపరింటెంట్, న్యాయవాదులు కొమ్మినేని పాల్గొన్నారు.

17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం సజావుగా పూర్తి చేసామని వచ్చే అక్టోబర్ 17వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురిస్తామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరం లోని వారి చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రానికి సరిహద్దులు నిర్ధారించడం జరిగిందని, అందులో ఏ ఏ ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్లు ఉంటారనే విషయం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. హేతు బద్ధీకరణ ప్రకారం ఓటర్లను సమీపంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లుగా ఉంచడం జరిగిందన్నారు. ప్రతి బూతు స్థాయి అధికారి ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా పరిశీలన చేశాక ఇల్లు ఉండి ఓటు లేని వారి పేర్లను, ఫారం 6 క్లెయిములను సేకరించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు వచ్చిన క్లెయిములన్నిటిని ఆన్లైన్ చేశామన్నారు. ఇల్లు ఉన్నచోట ఓటు లేకుండా వేరే చోట ఉన్నప్పుడు మార్పు గురించి ఫారం 8లో ఇవ్వమని బిఎల్ఓ కోరినప్పుడు ఓటరు బాధ్యతగా ఇవ్వాలన్నారు.ఎవరైనా బూతు స్థాయి అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించి తప్పు చేస్తే సస్పెండ్ చేస్తామని చెప్పారు. వచ్చే అక్టోబర్ 17వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, దానిపై ఎవరైనా అభ్యంతరాలు ఉన్న మరల ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని చేర్పులు మార్పులు ఉన్న సంబంధిత నమూనా ఫారాలలో క్లెయిము చేసుకోవచ్చన్నారు. జిల్లాలో కొత్తగా నమోదైన, తొలగింపు, మార్పులు చేర్పులైన ఓటర్ల జాబితా వివరాలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందిం చామన్నారు. వాటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పి. వెంకటరమణ, మచిలీపట్నం ఆర్డిఓ శివ నారాయణ రెడ్డి వైఎస్ఆర్సిపి, టిడిపి, ఐఎన్సి, సిపిఎం, బిజెపి, బీఎస్పీ, జనసేన పార్టీల ప్రతినిధులు షేక్ సిలార్ దాదా ,ఐ దిలీప్ కుమార్, యశ్వంత్, బియంవి దాసు, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, పివి గజేంద్రరావు, పెగ్గం ప్రసాదరావు, వి చౌదరి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం తహసిల్దార్ సురేష్, డిటి శ్యామ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ అనిల్కుమార్

వెంట్రప్రగడలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-పెదపారుపూడి : సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన ఒరవడిని సష్టిస్తున్నారని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామం ఎర్ర చెరువు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్ఎ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు ఆయన దష్టికి తీసుకురాగా స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్ ,సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి ,గోళ్ళ సోమేశ్వరరావు ,ఎంపీటీసీ సభ్యులు చదలవాడ పద్మజ ,జాజుల శ్రీనివాసరావు ,మండవజానకి రామయ్య(మున్న) ,పామర్రు మార్కెట్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, మాజీ జడ్పిటిసి సభ్యురాలు మూల్పూరి హరీష పాల్గొన్నారు

న్యాయ వ్యవస్థపై అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు విద్యతో పాటు న్యాయ శాస్త్రంపై పట్టు సాధించి సమాజంలో జరిగే విషయాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఉయ్యూరు సివిల్ జడ్జి కే శ్రీహరి అన్నారు. శనివారం పమిడిముక్కలు మండలం లోని తాడంకి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి న్యాయవ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు విహార యాత్రలకు తీసుకెళ్లేటప్పుడు కోర్టులపై కూడా వారికి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకునే అభివద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడంకి ప్రధానోపా ధ్యాయులు

ఎలమంచిలి శివనాగ ప్రసాద్, ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే గోపీచంద్, ఏఎస్ఐ ఆనందరావు, అడ్వకేట్ కే ధనలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి నోటీసులు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని 21,28 సచివాలయం ఉద్యోగులకు మున్సిపల్ కమిషనర్ వి. మురళీకష్ణ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. శనివారం 21,25,26,28వ వార్డు సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా 21 వ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ సిహెచ్ త్రినాథ్, 28వ వార్డు ఆమెనిటీస్ సెక్రటరీ ఎస్ కె అన్వర్ లు ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా తన విధులకు గైర్హాజరు అవ్వడమే కాకుండా రిజిస్టర్ సరిగ్గా నమోదు చేయడం లేదని పరిశీలించారు. ఇందు కారణముగా పైన తెలిపిన సచివాలయ సిబ్బంది వారికీ షోకాస్ నోటీసు జారీ చేసి,వారివివరణ ను 24 గంటలలోగా తెలియజేయాలని కోరారు.

రికార్డులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ

జంక్షన్ జలమయం

- ఆర్టిసి బస్టాండ్ను ముంచెత్తిన వరద నీరు
- రోడ్లపై పొంగి ప్రవహించిన మురుగు

బస్ స్టాండ్ ఆవరణలోకి చేరిన వర్షపు నీరు

నూజివీడు రోడ్ వద్ద నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్ : బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్లో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కురిసిన కుండపోత వర్షానికి రహదారులు జలమయ అయ్యాయి. రెండు గంటలపాటు ఏకధాటిగా వర్షం పడుతుండంతో మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలోని మహాత్మా గాంధీ నగర్, ఇందిర నగర్, హనుమాన్ నగర్ లోని పల్లపు ప్రాంతాలకు వర్షపు నీరు చేరింది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు పారేందుకు వీలు కాకపోవడంతో లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చొచ్చుకు వచ్చింది. ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయి ద్విచక్ర వాహనదారులకు, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రధాన రహదారిపైనే మోకాళ్ళ లోతు నీరు చేరడంతో దుకాణదారులుసైతం వ్యాపార సంస్థలను మూసివేశారు. విజయవాడ రోడ్డులో స్టేట్ బ్యాంకు వద్ద నుంచి వేలేరు రోడ్డు వరకు ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు కాలువలను తలపిస్తుంది. హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలి అయిన నూజివీడు రోడ్డు వద్ద నిలిచి ఉంటున్న వర్ష నీరు చిన్నపాటి వర్షాని కికూడా రోడ్డుపై ప్రవహిస్తూ ప్రజలకు వాహన దారులు పాదచారులు ఇబ్బందులు కలుగచేస్తుంది. రోడ్డు కూడలి మధ్య గుంటలు పడి సమస్యగా మారింది.ఈ విషయాన్ని ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చిన్న సమస్యగా పరిగణించి తాత్కాలికంగా మరమ్మతులు చేస్తున్నారే కానీ శాశ్వతంగా పరిష్కరించడం లేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటితోపాటు మురుగు నీరు కూడా రోడ్డుపైకి వచ్చి దుర్గంధం వ్యాపిస్తోంది. ఎప్పుడూ రద్దీగా ఉండే విజయవాడ హనుమాన్ జంక్షన్ కూడలి వాహనదారులకు పాదచారులకు ఈ సమస్య తలనొప్పిగా మారింది.రోడ్డుపై తిరగలేక మురుకునీరులో పదాచారులు తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల ఆరోగ్యంతో, ఆడుకుంటున్నారని, ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యలను ప్రత్యేక దష్టి పెట్టి సరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.హనుమాన్ జంక్షన్ లో నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ వరుణుడి దెబ్బకు నీట మునిగింది. ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు కానీ దిగేందుకు కానీ వీలు కాకపోవడంతో ప్రధాన రహదారిపై వర్షంలో ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉన్నారు. బయటికి పోయే మార్గం లేక ఎక్కడిక్కడే నీరు నిలిచిపోయింది. రహదారులు సక్రమంగా లేని చోట్ల గుంతల్లో వర్షపు నీరు చేరి రోడ్లు ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల తరబడి ఇదే దుస్థితి ఉన్నా పట్టించు కునేవారు లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రేషన్ డీలర్, ఎండియు ఆపరేటర్పై కేసు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండలం చిట్టూర్పు శివారు జోడుగూడెంలో ఈ నెల 20వ తేదీన 50 మంది కార్డుదారుల వద్ద వేలిముద్రలు తీసుకుని బియ్యం ఇవ్వకుండా ఎండియూ ఆపరేటర్ మళ్లీ ఇస్తానని చెప్పి మూడు రోజుల నుంచి బియ్యం ఇవ్వలేదు. ఈ విషయమై శనివారం ప్రజాశక్తిలో కథనం ప్రచరితం కావడంతో హుటాహుటిన అరకొరగా బియ్యాన్ని తీసుకువచ్చి కేవలం 9 మంది లబ్ధిదారులకు 5 కేజీల చొప్పున బియ్యాన్ని ఎండియూ ఆపరేటర్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. 9 మంది కార్డుదారులచే స్టాంపు ఫ్యాడ్ పై వేలిముద్రలు తీసుకుని బియ్యం పంపిణీ చేశారు. 150 మంది లబ్దిదారులకు సంబంధించి రేషన్ షాపులో 13 క్వింటాళ్ల బియ్యం' స్టాక్ షాపులో లేకపోవటంతో రేషన్ షాపు డీలర్ కష్ణవేణి బియ్యం ఇవ్వకుండా వేలిముద్రలు తీసుకున్న ఎండియూ ఆపరేటర్ కె.అభిషేక్ పై కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయిస్ డిటి వెంకటేశ్వరరావు తెలిపారు.

చల్లపల్లి సిఐగా నాగప్రసాద్

సిఐ నాగప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బీ.భీమేశ్వర రవికుమార్ బదిలీ అయ్యారు. ఆయనను ప్రస్తుతం వేకెన్సీ రిజర్వులో ఉంచుతూ ఏలూరు రేంజ్ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. చల్లపల్లి నూతన సీఐగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం రూరల్ సీఐ సీహెచ్ నాగప్రసాద్ నియమితులయ్యారు. రవికుమార్ అవనిగడ్డ, చల్లపల్లి సర్కిళ్లలో సీఐగా ఉత్తమ పనితీరు కనబరిచారు.

భూహక్కు పట్టాలు అందజేత

ప్రజాశక్తి-బంటుమిల్లి : స్వామిత్వ సర్వేలో భాగంగా కొర్లపాడు గ్రామ ప్రజలకు మంజూరైన 228 పట్టాలను రాష్ట్ర గహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ శనివారం స్థానిక ఎండిఒ కార్యాలయంలో అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు భూమి హక్కు కల్పించినందుకు స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మొరల సత్యనారాయణ, ఎంపీడీవో జి స్వర్ణభారతి, ఎంపీపీ వెలివిల చిన్నబాబు, బంటుమిల్లి మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, మత్స్యకారుల డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

లలితమ్మ మృతికి సంతాపం

ఉంగుటూరు : ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు కొమ్మరాజు రామ్మోహన్రావు భార్య లలితమ్మ(74) మృతి చెందారు. మృత దేహాన్ని ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు ఆరుమల్ల కష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మున్నా రామకష్ణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, ఉంగుటూరు మండలం మహిళా అధ్యక్షురాలు మండవ రమ్య, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కొండేటి కొండల రావు తదితరులు సందర్శించి నివాళి అర్పించారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక సంత రోడ్డు లో విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి మహోత్సవంలో భాగంగా శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి మండపంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని పలు గ్రామాల నుండి 4 వేల మంది భక్తులు పాల్గొని మట్టి తో తయారుచేసిన ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని దర్శించుకుని అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్నేశ్వర యూత్ యువకులు ఏర్పాటు నిర్వహించి నట్లు కమిటీ వారు తెలిపారు.

గన్నె ప్రసాద్ పరామర్శ

ప్రజాశక్తి - మైలవరం,: మైలవరానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పాకల పాటి వెంకటేశ్వరరావు బైపాస్ సర్జరీ చేయించు కుని విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ చికిత్స పొందు తున్నాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న) శనివారం విజయవాడలో ఆంధ్ర హాస్పిటల్‌కి వెళ్లి పాకలపాటిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు.

సరోజమ్మకి పరామర్శ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : విజయవాడ ఆంధ్ర హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న రెడ్డిగూడెం మండల నాయకులు, జిల్లా రైతు కార్యదర్శి జానలపాటి వేణుగోపాల్ రెడ్డి సతీమణి రెడ్డిగూడెం - 1 ఎంపిటిసి సభ్యురాలు జానలపాటి సరోజమ్మని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకట నారాయణ ప్రసాద్ (అన్నా) పరామర్శించారు. ఆయన త్వర గా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు.

నేడు సతీష్ చంద్ర రచనపై రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ పత్రిక సంపాదకులు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ పొలిటి 'కల్ లీడర్‌షిప్ వ్యవస్థా పకులు సతీష్ చంద్ర రచించిన సి ఫర్ కాస్ట్ గ్రంథంపై అనే రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు బ్లూ వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి.మల్లిఖార్జున రావు తెలిపారు. శనివారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ సదస్సులో ముఖ్య వక్తగా సతీష్ చందర్ పాల్గొనుండగా, బ్లూ వింగ్ ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ శివరామకృష్ణ రావు, విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు, దళిత చరిత్రకారుడు బొనిగల రామారావు, తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885135521, 9963434696 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఎపి ఎన్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్ ట్రెజరర్ రాజేష్ బాబు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న కార్మికులు...

కొండపల్లి మున్సిపల్ వర్కర్ల నిరసన దీక్ష

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మి కులు ఆందోళన కార్య క్రమం చేపట్టారు. మున్సి పల్ కార్మి కులతో పాటు ఇతర కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికు లకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమాన పనికి సమాన వేతనం ఉద్యో గాలను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని నిల బెట్టుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని మా ప్రభుత్వం వచ్చిన ఆరు మాసాలు అందర్నీ పర్మినెంట్ చేస్తామన్నారు. కానీ ఔట్ సోర్సింగ్ కార్మికులను ఆప్కాస్ అనే బానిస వ్యవస్థలో చేర్చారు. పిఆర్‌సి కనీస వేతనం రూ.20వేలు ఇవ్వకుండా ఒక్కొకార్మికుడి నెలకి రూ.5వేలు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు దేవుళ్ళ రమణ, సురేష్, లక్ష్మయ్య కృష్ణ సింహాచలం అప్పల నరసమ్మ నాగమణి రమణమ్మ ముత్యాల లక్ష్మి శ్రీను రత్నరావు పాల్గొన్నారు.

3న ప్రజా సంఘాల ధర్నా

ప్రజాశక్తి - చందర్లపాడు : మండల కేంద్రమైన చందర్లపాడులోని స్థానిక సిఐటియు భవన్లో సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం, పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. అన్ని రంగాల్లో ఉన్న కార్మికులు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. చందర్లపాడు మండలంలో పంచాయితీల్లో పనిచేసే గ్రీన్ అంబాసిడర్లను ఇప్పటికే పనిలో నుండి తొలగించడం జరిగిందని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని, ఇసుక లేక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇసుక ప్రభుత్వం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, సిమెంటు, ఐరన్ ధరలు తగ్గించాలని, భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు. ఈ డిమాండ్ల పరిష్కారం కై అక్టోబర్ 3 తేదీన జరిగే ధర్నాలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.

వైద్య రంగానికి ప్రాధాన్యత : కృష్ణబాబు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది వైద్య ఆరోగ్య శాఖ చీఫ్ స్పెషల్ సెక్రటరి మువ్వ తిరుమల కృష్ణ బాబు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం విజయవాడలోని వెన్యూ కళ్యాణమండపంలో ఏర్పాటయిన ఫిజిషియన్ల అప్పాన్ స్వర్ణోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కృష్ణబాబు మాట్లడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదన్నారు. కరోనా లాంటి ఉపద్రవాలు ప్రపంచాన్ని అతలాకుతలం చేసినా సమజంలో ఉన్న డాక్టర్లు వెనుకడుగు వెయ్యకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు ప్రాణభిక్ష పెట్టారన్నారు. రాష్ట్రంలో వైద్య రంగంలో యంత్రాంగామంతా రాజీలేకుండా పని చెయడం వల్లే అనేక సవాళ్ళను ఎదుర్కొని పని చెయడం వల్ల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక చైర్మన్ డాక్టర్ ఈశ్వర్, సెక్రటరి డాక్టర్ మనోజ్, ఛీఫ్ ప్యాటన్ డాక్టరు ఐవి రావు, ఏ పి ఐ చైర్పెర్సన్ డాక్టర్ కృష్ణ ప్రశాంతి, పాస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లాడి మోహన్, కో చైర్మన్ డాక్టర్ కె .సుధాకర్ తదితర వైద్య ప్రముఖులు పాల్గొన్నారు .

పలుచోట్ల అన్నదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పటమటలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాలనీ కమిటీలు, ఉత్సవ కమిటీలు, స్థానికులు కలిసి ఐకమత్యంగా ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నారు. విగ్నేశ్వరుడికి ప్రతి రోజు పూజలు, హారతులు ఇస్తున్నారు. కొన్ని చోట్ల ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అన్నదానంలో దాతలు

పటమట ఎలక్ట్రిసిటీ కాలనీ ఎనిమిదో రోడ్డో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నేడు కాలనీలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పటమట జేడీ నగర్, తోట వారి వీధి, పటమటలంక చేపల మార్కెట్ సమీపంలోని పుట్ట రోడ్ ప్రాంతాలలో కాలనీ కమిటీ, ఉత్సవ కమిటీ, ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఎన్ఎసి కల్యాణ వేదిక చైర్మన్ నల్లూరు అఖిల్ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పటమట జేడీ నగర్‌లో నల్లూరు కాశీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పటమటలంక చేపల మార్కెట్ సమీపంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల సాంబయ్య, నల్లూరు అఖిల్ పాల్గొన్నారు. విగ్నేశ్వరుడిని దర్శించుకొని, పూజించిన అనంత రం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించారు. కాలనీ వాసులంతా కలిసి ఉత్సవాలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు.

26న విద్యార్థుల చలో కలెక్టరేట్

ప్రజాశక్తి- నందిగామ : విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ నందిగామ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాలలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యల గురించి చర్చ జరపాలని కోరారు. పేదల పక్షాన ఉంటానంటూ ఆ పేద విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థలు నేడు సమస్యల నిలయాలుగా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ మొద్దునిద్ర వీడేందుకు 26న జరిగే చలో కలెక్టరేట్ కు విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ కాలేజీ నాయకులు వెంకటేష్, శ్యామ్, నవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ కెవిఆర్ కాలేజిలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

వంతెన నిర్మించాలని 26న చలో అసెంబ్లీ

గంపలగూడెం గత ఐదేళ్లనాడు కూలిన కట్టలేరు వంతెనను నేటికీ పాలకులు నిర్మాణం చేపట్టలేదని గంపలగూడెం మండల సిపిఎం తెలిపింది శనివారం గంపలగూడెం తోట మూలల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. వంతెన వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ జె చారి, జానపాటి వెంకటేశ్వరరావు, ఎన్ సత్యంబాబు, మల్లవరపు కుటుంబరావు పాల్గొన్నారు.

త్వరగా కోర్టు భవనాల నిర్మాణం పూర్తిచేయాలి

ప్రజాశక్తి - నందిగామ నందిగామ సబ్ కోర్టు ప్రాంగణంలో జరుగుతున్న కోర్టు భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నందిగామ 16వ అదనపు ఎన్టీఆర్ జిల్లా న్యాయస్థానం జిల్లా జడ్జి వి.శ్రీనివాసరావు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం నందిగామ సబ్ కోర్టు పరిధిలో రూ. 4.50 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న కోర్టు భవనాల నిర్మాణ పనులను నందిగామ 16వ అదనపు న్యాయస్థానం ఎన్టీఆర్ జిల్లా జడ్జి వి.శ్రీనివాసరావు, నందిగామ సబ్ కోర్ట్ జడ్జి వి.లక్ష్మీరాజ్యం, జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పి.తిరుమలరావు, అడిషనల్ జడ్జి షేక్ రియాజ్, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు, కార్యదర్శి పి.ప్రకాష్ రావు న్యాయవాదులు పింగళి లక్ష్మీనరసింహారావు, కొమ్మినేని మౌళేశ్వరరావు పలువురు న్యాయవాదులు పరిశీలించారు. కోర్టు ప్రహరీ గోడ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిర్మించడం పట్ల ప్రహరీ గోడ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించారు. కోర్టు ప్రహరీ గోడ స్థలం రిసర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

అవయవదానంపై అవగాహన పెరగాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సమాజంలో అవయవదానంపై అవగాహన పెరగాల్సిన అవసరముందని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎం. సుహాసిని అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో అవయవదానం, రక్తదానంపై అవగాహనా సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ ఎం. సుహాసిని మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా అవయవదానంపై అవగాహనా లోపం కారణంగా విలువైన అవయవాలు బుడిదపాలవుతున్నాయన్నారు.

న్యాయవాది యలమంచి హరిబాబుకు నివాళి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రముఖ న్యాయవాది, మాజీ కౌన్సిలర్ యలమంచి సత్య హరిబాబు మృతిచెందడంతో రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను శనివారం సంతాపం తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - నందిగామ : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాలుష్య రహిత వాతావరణం ఏర్పాటు చేయాలని నందిగామ 16 అదనపు న్యాయస్థానం ఎన్టీఆర్ జిల్లా జడ్జి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో నందిగామ 16వ అదనపు న్యాయస్థానం ఎన్టీఆర్ జిల్లా జడ్జి వి.శ్రీనివాసరావు, నందిగామ సబ్ కోర్ట్ జడ్జి వి.లక్ష్మీరాజ్యం, నందిగామ జూనియర్ ప్రిన్సిపల్ కోర్టు జడ్జి పి.తిరుమలరావు, అడిషనల్ కోర్టు జడ్జ్ షేక్ రియాజ్, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావు, బార్ కార్యదర్శి పి ప్రకాష్, సీనియర్ న్యాయవాది పింగళి లక్ష్మీ నరసింహారావు, తదితర న్యాయవాదులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పురపాలక సంఘం పట్టణ అభివృద్ధిలో భాగంగా 14వ వార్డులో రూ.15 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, 10 లక్షల వ్యయంతో సిసి డ్రైనేజీ నిర్మాణాలకు నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు శనివారం శంకుస్థాపన చేశారు. 14వ వార్డులో అనేకమంది లాయర్లు నివాసం ఉంటున్న స్ట్రీట్‌ను లాయర్ల లాయర్స్ స్ట్రీట్గా నామకరణం చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జయరామ్ ఎపిపి రంగారావు, ఎజిపి మట్ట ప్రసాద్, మున్సిపల్ లాయర్ పింగళి నరసింహారావు, ఎఇ ఫణి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మస్తాన్, కో ఆప్షన్ సభ్యులు దాస్, అచ్చి చిన్నబాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్ దూరవిద్యా కేంద్రం మంజూరు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దూర విద్య విధానం ద్వారా ఓపెన్ ఇంటర్ చదువుకునేందుకు లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దూర విద్య విధానం ద్వారా వయసుతో నిమిత్తం లేకుండా 15 సంవత్సరాల పూర్తి, 10వ తరగతి పూర్తి చేసిన అందరూ కూడా ఈ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం ఉందని, ఇంటర్మీడియట్ మానేసిన వారికి, ఫెయిల్ అయిన వారికి కూడా అడ్మిషన్ తీసుకున్న అవకాశం ఉందని తెలిపారు.

డెంగ్యూతో వాలంటీర్ మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : మండలం రామచంద్రపురం గ్రామం అల్లకల్లోలం అవుతున్న పట్టించుకోని అధికార వ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన శనివారం రామచంద్రపురం వాలంటీర్స్ ఇన్నార్తి చప్పిడి నరేష్ మృతిచెందారు. గ్రామాన్ని అలకల్లోలం చేస్తున్న డెంగ్యూ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకున్న ప్రజలు 100 లోపు సంఖ్య పెరిగినా వ్యాధిగ్రస్తులు వాలంటరీ చావుతో భయాందో ళనకు గురవుతున్నారు. అధికారులు తమ ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ గ్రామంలో ఉన్న ఎఎన్ఎం, ఆశ వర్కర్ల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుష్మిని ప్రశ్నించగా గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

జిపిఎస్ రద్దు చేసే వరకూ పోరాటం

• జిల్లా వ్యాప్తంగా ఫ్యాప్టో నిరసనలు

మచిలీపట్నంలో...

గుడివాడలో...

అవనిగడ్డలో...

గన్నవరంలో...

ఉయ్యూరులో...

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : సిపిఎస్, జీపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్సన్ విధానాన్ని అమలుచేయాలని కోరుతూ శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సాయంత్రం ఫాఫ్టో ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యు టి ఎఫ్ కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి జె లెనిన్ బాబు, యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఏ ఉమా మహేశ్వరరావులు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీ పి ఎస్ ను రద్దు చేస్తామని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీనిమరచి, నాలుగు సంవత్సరాల తర్వాత ఇప్పుడు జి పీ ఎస్ అనే కొత్త విధానాన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు వ్యతిరేకిస్తూ ఉన్నా కూడా బలవంతంగా ప్రభుత్వం ప్రతిపాదించడం, కేబినేట్ ఆమోదం తెలపడం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను మోసం చేయడమేనని అన్నారు. మద్దతునిచ్చే అన్ని సంఘాలు భాగస్వామ్యంతో సోమవారం అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు జయప్రదం చేయాలన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ వనజాక్షి కి ఈ సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్లాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాఫ్టో జిల్లా కోశాధికారి ఏఆర్ ఆస్లాం, బివి మల్లిఖార్జున, టి గంగరాజు, టి నాగేశ్వరరావు, వెంకయ్య, ఎస్ టి యూ కిరణ్, జె ఈ ఝాన్సీ లక్ష్మి, ఏపిటిఎఫ్ సూరిబాబు అధిక సంఖ్య లో ఉపాధ్యాయులు ఫోల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల ఆశలపై నీళ్లు చల్లుతూ, జిపిఎస్ విధానానికి కేబినెట్ ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం గన్నవరంలో ఉపాధ్యాయులు ఉద్యోగులు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు విద్యాసాగర్, గొట్టం రవి మాటా్లడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ పేరుతో మోసం చేస్తుందని మండిపడ్డారు. అనేక సమస్యలతో ఉద్యోగులు సతమతమవుతున్నారని ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. జిపిఎస్ వద్దు అని ఉద్యోగులు ఉపాధ్యాయులు చెబుతున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని దానికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. జిపిఎస్ రద్దు అయ్యే వరకు పోరాటం కొన సాగుతుందన్నారు. ఈనెల 25న చలో కలెక్టరేట్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఫ్యాప్టో తరపున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఫ్యాక్టర్ నాయకులు మరిది వరప్రసాద్, రాంప్రసాద్, కష్ణారావు ,కుమార్ బాబు, భాగీరథి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దుచేస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నమ్మపలికిన జగన్మోహన్రెడ్డి మాటతప్పి మడంతిప్పి ఉపాధ్యాయ, ఉద్యోగుల చెవిలో పువ్వులు పెట్టారని ఫ్యాప్టో జిల్లా కో-చైర్మన్ మట్టా రాజేశ్, ఏపీసీపీఎస్ స్ఈప అసోసియే ట్ ప్రసిడెంట్ కె నాంచా రయ్య ఆరోపించారు. జీపీఎస్ విధానం మానుకుని ఓపిఎస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో, ఏపీసీపీఎస్ఈప ఆధ్వర్యంలో శనివారం ఉయ్యూరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, తహసిల్దార్ మస్తాన్కు మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లో సీపీఎస్ రద్దుచేస్తామన్న హామిమరచి 4 సంవత్సరాల తరువాత జీపీఎస్ అనే కొత్త విధానాన్ని ఉపా ధ్యాయ, ఉద్యోగ వర్గాలు వ్యతిరేకిస్తున్నా బలవం తంగా ప్రతిపాదించడం, క్యాబినేట్ అంగీకారం తెలపడం మోసంచేయడమే అన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి శివాజీ గణేశ్, యుటీఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి టి ఎన్ఎం కోటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ హబీబ్, సచివాలయ జిల్లా అధ్యక్షుడు హరీశ్, వివిధ మండలాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : సిపిఎస్ రద్దు చేయాలని జిపిఎస్ వద్దని పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ బి కనకారావు ఆధ్వర్యంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ధర్నా నిర్వహించి ప్రభుత్వం ఉపాధ్యాయులు ఉద్యోగుల పట్ల ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలను మోసాలను ఎండగట్టారు. అనంతరం తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యవర్గ సభ్యులు వి సాంబశివరావు, ఏపీ సిపిఎస్ ఈప కార్యవర్గ సభ్యులు బుద్ధ శ్రీనివాన్, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి బీజీ గోపాలకష్ణ, ఎల్ సుభాషిణి, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నాగప్రసాద్, కష్ణ కాంత్, యుటిఎఫ్ అవనిగడ్డ నాగాయలంక మోపిదేవి కోడూరు మండల శాఖల బాధ్యులు కే జీవేంద్రరావు, ఎన్ శ్రీకాంత్, శ్రీనుబాబు, బి సాంబశివరావు, ఎన్ ఎన్ స్వామి, ఎన్ ఉమామహేశ్వరరావు, వి బుజ్జిబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాలన్నీ ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ నిరసనకు సిఐటియు నాయకులు మద్దతు తెలియజేశారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, ఎపిటిఎఫ్, ఎస్‌టియు, నాయకులు నీలం ప్రభాకర్, డి చంద్రశేఖర్, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లడ్డు తీసుకున్న రాజులపాటి శ్రీనివాసు -రజిని దంపతులు

గణేష్ లడ్డు రూ. 40 వేలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి శ్రీ విజయ లక్ష్మి ఎస్టేట్స్, శ్రీ హేమదుర్గ జ్యూయల్ కౌంటీ లో వారం రోజులుగా జరుగుతున్న గణేష్ ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. స్వామి వారి లడ్డూ మహాప్రసాదం వేలంలో రాజులపాటి శ్రీనివాసు - రజని దంపతులు రూ.40,100కి దక్కించుకున్నారు. అనంతరం లడ్డుతో ఊరేగింపు జరిపారు. ప్రముఖ బిల్డర్ చలసాని సురేష్, మాజీ ఎంపీపీ పొట్లూరి బసవరావు, జువెల్ కౌంటి పెద్దలు పాల్గొన్నారు.

సమస్యలను అధిగమించేలా అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : విద్యార్థి దశలో భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలి.. తద్వారా తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు పై రసాయన శాస్త్ర విభాగం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం కృష్ణా యూనివర్సిటీలో నిర్వహించారు. కెరీర్ బిల్డ్ఇంగ్ పై నిర్వహించిన కార్యక్రమంలో లైఫ్ స్కిల్ ట్రైనర్, ఆంగ్ల విభాగం అధిపతి డా ఎం కోటేశ్వరరావు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు తమ సబ్జెక్టుల్లో ఎలా నిష్ణాతులు కావాలి, భవిష్యత్ ను ఎలా మలచుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం అధిపతి డా రామ శేఖర్ రెడ్డి, సహాయ ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపాల్ సాయిబాబా

జిల్లాస్థాయి జట్టుకు ఎంపిక

ఉంగుటూరు : స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయి టీం సెలక్షన్స్‌కు ఎంపికయ్యారని పెద్దఅవుట పల్లిలోని శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ ప్రిన్సిపాల్ సాయిబాబా తెలిపారు. జిల్లా స్థాయికి 45 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఇంతటి గొప్ప విజయాలు సాధించిన విద్యార్థులను, పిఈటి గాంధీని అభినందించారు.

స్పీకర్ తీరు బాధాకరం : రావి

ప్రజాశక్తి-గుడివాడ : రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్ తమ్మినేని సీతారాం వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య, రాజ్యాంగ బద్ధంగా లేదని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ రావి వెంకటేశ్వరావు అవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో రావి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలను అధికారపార్టీ నాయకలు వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే రాజ్యాంగ విలువలు కనబడడం లేదన్నారు. స్పీకర్ తమినేని సీతారామ్ ఏకపక్షంగా వ్యవహరిస్తు టిడిపి ఎమ్మెల్యేను కించపరిచేల మాట్లాడడం అయన పదవికే సిగ్గుచేటులా ఉందన్నారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు గోవాడ శివా, నాయకులు షేక్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు విద్యతోపాటు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని పమిడిముక్కల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉపాధ్యాయులకు ట్యాబ్‌లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి మహమ్మద్ దావూద్ మాట్లాడుతూ ట్యాబ్‌లు రిపేరు వస్తే సచివాలయంలో సరిచేసుకోవాలని, టెక్నికల్ ప్రాబ్లమ్ వస్తే మండల విద్యా వనరుల కేంద్రంలో తెలియజేయాలని ఆయన అన్నారు. ట్యాబ్‌ల రసీదులు, కార్డులు భద్రపరచాలన్నారు. జిల్లాలో అన్ని పాఠశాలలకు బైజుస్ స్టాఫ్‌వేర్ ఇచ్చామని, విద్యార్థులు బాగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్రివాడ, మేడూరు, పమిడిముక్కల, చారగుడి పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, సిఆర్పి రవితేజ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారాన్ని సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ కోరారు. సంపూర్ణ పోషకాహార మాసోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలకు ఆయాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని అంగన్ వాడి కేంద్రాలలో ని పిల్లలకు ఇస్తున్న పోషకాహార విలువల గురించి వారి పెరుగుదలకు ఏవిధంగా దోహదం చేస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహార కలిగిన తినుబండారాలను ప్రదర్శించారు. మండల తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్, సిడిపిఒ విజయా ఫ్లోరెన్ సూపర్ వైజర్ లు వాణి, భావాని, విజయ కుమారి గర్భిణులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- పెదపారుపూడి** : గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ మసిముక్కు శివనాగమణి అన్నారు. మండలంలోని కొర్నిపాడు అంగన్వాడి కేంద్రంలో పోషకమహా కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శివ నాగమణి మాట్లాడుతూ చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకుంటే మంచి ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు. అంగన్వాడీల ద్వారా పోషక విలువలు కలిగిన మంచి బలవంతమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీ వచ్చిన ప్రతి మహిళ వెంటనే అంగన్వాడీలో పేరు నమోదు చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూడల లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక పెద్దఎరికిపాడులోని వార్పురోడ్డు, పంపుల చేరువు వెళ్ళే రహదారికి మరమ్మతులు చేయించడం పట్ల జనసేన నాయకుడు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) కతజ్ఞతలు తెలిపారు. శనివారం పెద్దఎరికిపాడులో చేస్తున్న మర్మమతులను ఆర్కె పరిశీలించి మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్ , నూనె అయ్యప్ప, కిరణ్, శివ, చరణ్, తేజ్ ఉన్నారు.

కల్తీ ఉత్పత్తులపై ఆకస్మిక దాడులు

ఆహార భద్రత సలహా మండలిలో చైర్మన్ డిల్లీరావు ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : ఆరోగ్యంపై ప్రభావం చూపే కల్తీ ఆహార ఉత్పత్తులపై నిఘా ఉంచి ఆకస్మిక దాడులు నిర్వహించడం ద్వారా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా మండలి సమావేశాన్ని శనివారం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ ఎస్. ఢిల్లీరావు అధ్యక్షతన నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో డిల్లీరావు మాట్లాడుతూ ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006 (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్-2006)ను ఉల్లంఘించి హానికరమైన కల్తీ, నిల్వ చేసిన ఆహారాన్ని విక్రయించే వ్యాపార సంస్థలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. ఆహార పదార్థాల నాణ్యత పరిశీలనకు జిల్లా అధికారులను బాధ్యులను చేసేవిధంగా ప్రత్యేక కమిటీలను నియమించాలని ఆదేశించారు. జిల్లాలో పౌర సరఫరాలు, పశుసంవర్ధక, నగరపాలక సంస్థ, వ్యవసాయం తదితర శాఖల అధికారులు టాస్క్‌ఫోర్స్ కమిటీలుగా ఏర్పడి ఆకస్మిక దాడులు నిర్వహించాలన్నారు. ఈసమావేశంలో జెసి డాక్టర్ పి.సంపత్ కుమార్, డియంఅండ్‌హెచ్‌ఓ డా.ఎం. సుహాసిని, డీఈవో సివి.రేణుక, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.నాగమణమ్మ, పరిశ్రమల శాఖ జిఎం ఎ.సుధాకర్, ఏసిపి వెంకటేశ్వరరావు, సహాయ ఆహార నియంత్రణ అధికారి షేక్ గౌస్ మొహిద్దీన్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఎన్.రమేష్ బాబు, పి.శ్రీకాంత్ చౌదరి, సిహెచ్.గోపాల కృష్ణ, గొల్లపూడి మార్కెట్ వర్తక ప్రతినిధులు, హోటల్ అసోసియేషన్, వినియోగదారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ ఆనంద రావు అధ్యక్షత వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డిప్యూటీ మేనేజర్ దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శిక్షణ పూర్తి చేసుకున్న 15 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సేవా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేకమంది పేద విద్యార్థులకు మంచి సహకారాన్ని అందిస్తోందని కొనియాడారు. సర్టిఫికెట్లు అందుకున్న వారిని అభినందించారు. శిక్షణ పొందిన వారందరికీ ఉపాధి అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. ఎంబివికె ఇన్చార్జి బి.ఆర్.తులసీరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు, యువకులకు, మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. 2016 లో ప్రారంభించిన కంప్యూటర్ శిక్షణ నేటికీ నిరాఘాటంగా కొనసాగుతోందని అన్నారు. ఇప్పటి వరకు దాదాపు 1500 మందికి కంప్యూటర్ శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె బాధ్యులు టి.క్రాంతి, యువి.రామరాజు, కంప్యూటర్ శిక్షణ టీచర్ బాలు పాల్గొన్నారు. శిక్షణలో మంచి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందించారు.

ఒకే టికెట్‌పై అంబేద్కర్, రాఘవయ్య పార్కుల సందర్శన

వియంసి హార్టీకల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని బందరు కాల్వకు కుడి, ఎడమలవైపు ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్, టివి రాఘవయ్య పార్కులను ఉమ్మడి టికెట్‌పై సందర్శకులను అనుమతించేందుకు విజయవాడ నగర పాలక సంస్థ స్థాయి సంఘం తీర్మానించిందని వియంసి హార్టీకల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. 'పార్కులకు వెళితే ఇక జేబులు' ఖాళీ శీర్షికతో ఈనెల 22న ప్రజాశక్తి ఎన్‌టిఆర్ జిల్లా టాబ్లాయిడ్‌లో వార్త ప్రచురితమైన ఈ నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి మూసివేసిన అంబేద్కర్ పార్కుతోపాటు రాఘవయ్య పార్క్‌ను వియంసి నిధులతో సివిల్, గ్రీనరీ పనులను చేపట్టి అభివృద్ధి చేశామని, అన్ని హంగులూ ఏర్పాటు చేసి తీర్చిదిద్దామని తెలిపారు. మూడు కౌంటర్లను ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం షిఫ్ట్ పద్ధతిలో కంప్యూటర్ వ్యవస్థ, ఆన్‌లైన్ టికెట్ ద్వారా రెండు పార్కులను ఒకే టికెట్‌పై సందర్శించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 13 ఏళ్ల క్రితం నిర్ణయించిన టికెట్ ధరలను సవరించి సామాన్యులకు అందుబాటులో ఉండేలా కొద్దిగా ధరలను పెంచామని తెలిపారు.

ప్రశాంతంగా సివిల్స్ పరీక్షలు: పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. విజయవాడలోని ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం నిర్వహించిన పేపర్-ఎ ఇండియన్ లాంగ్వేజ్ పరీక్షకు 171 మంది హాజరుకావాల్సి ఉండగా, 158 మంది హాజరు అయ్యారని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పేపర్ -బిలో ఇంగ్లీష్ పరీక్షకు 171 మందికిగాను 158 మంది హాజరయ్యారని తెలిపారు. ఆదివారం ఉదయం పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం పేపర్ -7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. పరీక్షల పరిశీలనలో కలెక్టర్ వెంట ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, తహశీల్దార్ వెన్నెల శ్రీను, యంపిడిఓ రామకృష్ణనాయక్ ఉన్నారు.

తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తెలుగు షార్ట్‌ఫిల్మ్ అసోసియేషన్ (టిఎస్‌ఎఫ్‌ఎ) పోటీలు శనివారం నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. ఎంపికైన 12 షార్ట్ ఫిల్మ్‌లను ప్రదర్శించారు. సామాజిక, అభ్యుదయ ఇతివృత్తం ఉన్న అనేక చిత్రాలు ఈ ప్రదర్శనలో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీలను ప్రముఖ వ్యాస్కులర్ సర్జన్ డాక్టర్ మాకినేని కిరణ్ ప్రారంభించారు. తెలుగు సినిమాకు విశేషకృషి చేసిన గానగంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా తెలుగు షార్ట్‌ఫిలిం అసోసియేషన్ షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం ఈ పోటీల ద్వారా అనేక మంది ఔత్సాహికులైన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు వెలుగులోకి వస్తున్నారన్నారు. అనేకమందికి గొప్పఅవకాశాలను ఈ వేదిక అందిస్తోందన్నారు. తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు యడ్లపార్థసారధి మాట్లాడుతూ అనేకమంది సమాజంలో ఉన్న అన్ని రకాల సమస్యలను ఈ ఫిల్మ్‌ల ద్వారా ప్రజల దృష్టికి తెస్తున్నారని అన్నారు. అధ్యక్షులు బి.కె.ఎన్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీలలో 5 ఉత్తమ లఘుచిత్రాలకు రూ.5 వేలు, స్పెషల్ జ్యూరీ అవార్డుకు 5 చిత్రాలను ఎంపికచేసి ఒక్కో చిత్రానికి వెయ్యి రూపాయల నగదు బహుమతి అందజేస్తామన్నారు. ఈ సంవత్సరం కొత్తగా రీల్స్ పోటీలు నిర్వహించామని, వాటిని కూడా ఈ ప్రదర్శనలో ప్రదర్శిస్తామన్నారు. తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. వి. రాజు మాట్లాడుతూ షార్ట్ ఫిలిం పోటీలకు దాదాపు 70 చిత్రాలు వచ్చాయని, వీటిలో ఎంపికైన శని, ఆదివారాల్లో ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఆదివారం జరిగే ముగింపు సభలో ప్రముఖ సినీ దర్శకులు ఎన్.శంకర్, బి.వీరశంకర్, రామ్ భీమన, దేవి ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు.

మాట్లాడుతున్న యడ్ల పార్థసారథి

'గోరుముద్ద' ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : జగనన్న గోరుముద్ద పథకం ద్వారా వారం రోజులు విద్యార్థులకు పౌష్టికా హారం అందు తోందని విజయవాడ అర్బన్ విద్యాశాఖాధికారి కొండా రవికుమార్ తెలిపారు. శనివారం 59వ డివిజన్‌లోని ఎంకె బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఆకుకూర, అన్నం, పప్పుచారు, తీపి పొంగలి మెనూ అని, విద్యార్థులంతా ఇక్కడే భోజనం చేస్తున్నారని పాఠశాల హెచ్‌ఎం ఎంఎస్.ఇమామ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ హెచ్‌ఎంను, ఎండిఎంను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్, పశ్చిమ 2 వ విద్యాధికారులు బి.సోమశేఖర్ నాయక్, ఆర్.విజయ రామారావు, హైస్కూల్ హెచ్‌ఎం పి.వెంకటేశ్వరరావు, ఎండిఎం నిర్వాహకురాలు టి.సుజాత, సిఆర్‌పి ఆషా లత పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు సమిష్టిగా కృషి : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రకృతిపరంగా అందిన ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టి ఆదా చేయడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సహకారంతో జిల్లా భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో భూగర్భ జలాల పెంపునకు చేపట్టాల్సిన చర్యలపై శనివారం కలెక్టర్ అధ్యక్షతన నేషనల్ అక్వాఫెర్ మ్యాపింగ్ అండ్ మేనేజిమెంట్ (ఎన్‌ఎక్యూయూ ఐయం)లో భాగంగా గ్రౌండ్ వాటర్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, అటవీ శాఖల అధికారులతో జిల్లా స్థాయి జలధార అనుసంధానం సుస్థిరాభివృద్ధి యాజమాన్యం (డిస్ట్రిక్ట్ లెవల్ గ్రౌండ్ వాటర్ కో-ఆర్డినేషన్ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు శాస్త్రవేత్తలు సుధీర్‌కుమార్, ఎన్‌ఎస్ విఠల్ జిల్లాలో ప్రస్తుత భూగర్భ జలాల పరిస్థితులు నిర్వహణ, వినియోగం, భవిష్యత్‌లో భూగర్భ జలాల పెంపుకు చేపట్టాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గ్రామీణ తాగునీటి సరఫరాలో దాదాపు 85 శాతం భూగర్భ జలాలు ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో భూగర్భ జలాల పెంపునకు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు చెక్ డ్యామ్‌లను సమర్థవంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈస మావేశంలో గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్లు బి. నాగరాజు, కె. విజయకుమార్, బి. నాగేశ్వరరావు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె. సునీత, ఏపియంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ సుభాని, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. బాలాజీ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్. నాగమణమ్మ, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎన్ భానుప్రకాష్, ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

నిరుద్యోగ, యువ పారిశ్రామికవేత్తల నుండి

'పిఎంఇజిపి'కి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలోని నిరుద్యోగ యువత, యువ పారిశ్రామికవేత్తలు ప్రధానమంత్రి ఉపాధి కల్పన (పియంఇజిపి) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుధాకర్ ఒక ప్రకటనలో కోరారు. పియంఇజిపి అనేది క్రెడిట్-లింక్డ్ సబ్సిడీ ప్రోగ్రామ్ అని, సూక్ష్మ సంస్థల స్థాపన ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం ప్రాథమిక లక్ష్యమన్నారు. దీని ద్వారా కొత్త యూనిట్ల స్థాపనకు వ్యవస్థాపకుడు గరిష్టంగా 35శాతం వరకు సబ్సిడీ పొందవచ్చన్నారు. జనరల్ కేటగిరీ లబ్దిదారులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్ట్ వ్యయంలో 25 శాతం, పట్టణ ప్రాంతాల్లో 15 శాతం మార్జిన్ మనీ సబ్సిడీని పొందవచ్చన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలు, మైనారిటీలు, మహిళలు తదితర ప్రత్యేక వర్గాలకు చెందిన లబ్దిదారులకు, గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం, పట్టణ ప్రాంతాల్లో 25శాతం వరకు మార్జిన్ మనీ సబ్సిడీ పొందవచ్చని పేర్కొన్నారు. సాధారణ కేటగిరీ లబ్దిదారులు ప్రాజెక్ట్ వ్యయంలో 10 శాతం, ప్రత్యేక కేటగిరీ లబ్దిదారులకు 5శాతం సహకారం ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు గరిష్ట వ్యయం తయారీ రంగానికి రూ. రూ.50 లక్షలు, సేవా రంగానికి రూ.20 లక్షలుగా ఉంటాయని తెలిపారు. 2023-2024 సంవత్సరానికి పియంఇజిపి దరఖాస్తులను జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ స్వీకరిస్తున్నారని తెలిపారు. ఆసక్తిగల పారిశ్రామిక వేత్తలు ఆన్లైన్‌లోhttps://www.kviconline.gov.in/pmegpe-portal/pmegphome/index.jsp దరఖాస్తును జిల్లా పరిశ్రమల కేంద్రానికి అందజేయవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 73825 60676, 89850 63960, 84998 82892 సెల్ నెంబర్లలో సంప్రదించవచ్చని జిఎం సుధాకర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - విజయవాడ : సఫాయిమిత్ర సురక్ష సివిర్ కార్యక్రమంలో భాగంగా శనివారం 44వ డివిజన్ లేబర్ కాలనీలో కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి వైద్య శిబిరం ప్రారంభించారు. పారిశుధ్య కార్మికులకు రిజిస్ట్రేషన్ చేయించి వారి ఆరోగ్య సమస్యలకు తగినట్లుగా డాక్టర్లతో పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేశారు. సర్కిల్-1 కి సంబంధించిన పారిశుధ్య కార్మికులు 600 మందికిపైగా హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సర్కిల్-2 63వ డివిజన్ రాజీవ్ నగర్ లో కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ వైద్య శిబిరం ప్రారంభించారు. 650 మందికిపైగా పారిశుధ్య కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే సర్కిల్-3 వైద్య శిబిరం 20వ డివిజన్ కృష్ణలంకలో కార్పొరేటర్ అడపా శేషగిరిరావు పారంభించారు 500 మందికిపైగా పారిశుధ్య కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

మచిలీపట్నం వైభవం, చారిత్రక నేపథ్యం ఎంతో అపురూపం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం వైభవం, చారిత్రాత్మక నేపథ్యం ఎంతో అపురూపమని అటువంటి వారసత్వ సంపదను భవిష్యత్ తరాల కోసం సంరక్షించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రకటించారు. శనివారం నగర పరిధిలో చారిత్రాత్మక నేపథ్యం ఉండి వారసత్వ సంపదగా గుర్తించదగ్గ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పర్యాటక అభివృద్ధికి దోహదపడగల ప్రదేశాలను ఆర్కియాలజి సర్వే ఆఫ్ ఇండియా, పర్యాటక శాఖ, రెవెన్యూ, మునిసిపల్ తదితర అధికారులతో కలిసి మచిలీపట్నంలోని ఇర్వై కు పైగా చారిత్రక నేపథ్యమున్న ప్రాంతాలను సందర్శించారు. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పలు ప్రాంతాలకు వారసత్వ ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా తాను సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ప్రముఖ చరిత్రకారులు మహమ్మద్ సిలార్, ఆర్కియాలజీ కన్జర్వేషన్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్, జిల్లా పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ రామ్ లక్ష్మణ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, తహసిల్దార్ శ్రీవిద్య, ఆర్ ఐ యాకూబ్, బందరు కోట కార్పొరేటర్ తిరుమలశెట్టి ప్రసాద్, 12 వ వార్డు ఇంచార్జ్ బందెల థామస్ నోబుల్ , నోబుల్ కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎర్నెస్ట్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న వికాస్

సింహాద్రి వికాస్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు జన్మదిన వేడుకలు అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ వారు ఏర్పాటుచేసిన భారీ కేకును వికాస్ చేతుల మీదుగా కట్ చేయించారు. ఈ సందర్భంగా వికాస్ కి మిఠాయిలు తినిపించి ఎమ్మెల్యే రమేష్ బాబు కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడాలి మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, ఘంటసాల జడ్పిటిసిలు చింతలపూడి లక్ష్మీనారాయణ, మోకా బుచ్చిబాబు, యాదవరెడ్డి, సత్యనారాయణ , తుమ్మల మురళి, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ నాగాలంక మండల పార్టీల అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, భోగాది వెంకట శేషగిరిరావు గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : సింహాద్రి వికాస్ పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లి నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమంలో శనివారం బండారు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు. చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చినబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదానం ప్రారంభించారు. వైసీపీ నాయకులు వెనిగళ్ల తారక జగదీష్, నాదెళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

త్వరలో ఎదురుమొండి బ్రిడ్జికి శంకుస్థాపన : ఎంఎల్ఎ

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎదురు మొండి దీవుల ప్రజల కల నెరవేర్చిన రోజు తనకు పండుగ రోజు అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. పార్టీ కార్యాలయం వద్ద శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ ముందు ఇచ్చిన మాట త్వరలో నెరవేరబోతుందని, ఎదురుమొండి బ్రిడ్జి శంకుస్థాపన చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ మొదలైందని చెప్పారు. శాశ్వతంగా దివిసీమ ప్రజలకు ఉపయోగపడే బ్రిడ్జిని నిర్మించటం సంతోషదాయకమని ఇందుకు సహకరించి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరికి కతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. రూ109 కోట్ల తో మొదటి టెండర్ ప్రక్రియకు కాంట్రాక్టర్లను ఆహ్వానించడం జరిగిందన్నారు. రెండు చోట్ల ఓడిపోయిన పవన్ కళ్యాణ్ జగన్ని నీ బతుకెంత అంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ చంద్రబాబు తొత్తుల వ్యవహరిస్తున్నాడని, రానున్న రోజుల్లో చంద్రబాబుతో కలిసి ప్రయాణం చేస్తే పవన్ కళ్యాణ్ తరపున గెలిచినటువంటి ఎమ్మెల్యేలను కొని పవన్ కళ్యాణ్ కు అన్యాయం చేస్తారనేది జగమెరిగిన సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, నాగాయలంక జడ్పిటిసి మోకా బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షులు భోగాది శేషగిరిరావు, మద్ది చిన్న, ఎదురు మొండి దీవుల నాయకులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన పెన్‌డౌన్ కార్యక్రమానికి రాష్ట్ర దస్తావేజుల లేఖర్ల వృత్తి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు తుమ్మలపల్లి హరికృష్ణ, కోశాధికారి చింతకాయల నాగ సత్యనారాయణ, కార్యదర్శి సతీష్ గోగినేని సుబ్బారావులు సంఘీభావం తెలిపారు. శనివారం రిజిస్టర్ కార్యాలయం ఎదుట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాక్యుమెంట్ రైటర్ల శిబిరానికి వెళ్లి వారికి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కోటేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

నేటి నుంచి పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి అష్టమ వార్షిక పవిత్రోత్సవాలు ముత్తేవి వెంకట సత్యనారాయణ చార్యులు వారి ఆధ్వర్యంలో ఆదివారం నుంచి జరుగుతాయని ఆలయ సహాయ కమిషనర్ ఎన్ సూర్యచక్రధరరావు తెలిపారు. ఇవి ఈనెల 27వ తేదీ వరకు జరుగుతాయని ఆయన తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయస్థాయి సాహిత్య, సాంస్కృతిక, మూకాభినయం, ధ్వన్య ను కరణ, ఏకపాత్రాభినయం, లఘు నాటికలు, లఘు చిత్రాల పోటీలను శనివారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి ఎస్ ఎస్ ఆర్ వి ప్రసాద్ తెలిపారు. మూకాభినయ పోటీలో ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను ఎస్ఆర్ సి ఈ సి విద్యార్థులు పి జగదీశ్ కుమార్, టి స్వాములు కైవసం చేసుకోగా, సందేశాత్మక లఘు చిత్రాల ప్రదర్శన పోటీలో ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎన్ఆర్ జిజిసి విద్యార్థులైన సిహెచ్ నాగబాబు, ఎం సూర్య ప్రకాశ్ లు పొందారు. లఘు నాటక ప్రదర్శన పోటీలలో ఎల్ బి ఆర్ సి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు జయంత్ అండ్ టీం ప్రథమ బహుమతి, ఎస్ ఆర్ జి ఎస్ సి విద్యార్థులు లక్ష్మీ పూజిత అండ్ టీం విజయ బహుమతులు సాధించినట్లు కోఆర్డినేటర్ డాక్టర్ జి ఎస్ భాస్కర్ రావు తెలిపారు. చిత్రలేఖ పోటీ పోటీలకు 83 మంది, పాటల పోటీలకు 43 మంది, సంగీత వాయిద్యాలు పాటల ప్రదర్శన పోటీలకు 15 మంది, మూకాభినయం పోటీలకు ఐదు మంది ధన్య నుకరణ పోటీలకు నలుగురు, బృంద అంశాలైన లఘునాటకాల ప్రదర్శన పోటీలకు ఆరు టీములు, లఘు చిత్రాల ప్రదర్శన పోటీలకు 18 టీములు పాల్గొని పాల్గొని తమ ప్రతిభను చాటినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి రవీంద్రబాబు, అసోసియేషన్ డి సురేంద్రబాబు పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి, న్యాయ నిర్ణేతలు ప్రముఖ రంగస్థల నటులు శీరం శ్రీనివాస రావుకు, ఆర్వి ఎల్ నరసింహం, వి రాఘవాచారి లకు జ్ఞాపికలను బహుకరించారు.

ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం గన్నవరం నియోజకవర్గ 67వ పాఠశాల క్రీడా సమాఖ్య అండర్-14,17 బాల, బాలికల ఆటల పోటీలు ముగిశాయి. 200 మంది బాల బాలికలు నియోజక వర్గం లోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలం నుండి 200 మంది పాల్గొన్నారని గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు తెలిపారు. ఎంపికైన బాల బాలికలను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాగా పోటీలను బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని ప్రారంభించారు.

గణపతుల నిమజ్జనం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి ప్రధాన కూడలిలో ఐదు రోజులపాటు లక్ష్మీ గణపతి ఆలయం ఎదుట పూజలు అందుకున్న గణపతి నిమజ్జన ఉత్సవం అంగరంగ వైభవంగా శనివారం జరిగింది. చిన్నకార్ల స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో నిమజ్జన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో భక్తి పాటలు పాడుకుంటూ కమిటీ పెద్దలు ముందుకు సాగి కృష్ణానదికి చేరుకొని గణపతి నిమజ్జనం చేశారు. అలాగూ చల్లపల్లి ప్రధాన కూడలిలోని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దేవాలయం వద్ద శుక్రవారం రాత్రి గణపతి లడ్డూ ప్రసాదం బహిరంగ వేలంపాట నిర్వహించగా మాగాని గోపి, సాయి రూ.72,616లకు సొంతం చేసుకున్నారు. ఎస్.వీ.కే బేకరీ బహూకరించిన 36 కేజీల లడ్డూ (అందులో అన్నవరపు ఉమామహేశ్వరరావు బహుకరించిన లక్ష్మి గణపతి వెండి విగ్రహం) వేలంపాట నిర్వహించగా పోటాపోటీగా వేలం సాగింది. లడ్డూ విజేతను కమిటీ పెద్దలు ఆత్మకూరి వెంకటేశ్వరరావు, నర్రా సురేంద్ర, గంజాల రాధాకృష్ణ, ఎస్.వీ.కే బేకరీ అండ్ స్వీట్స్ నిర్వాహకులు పూషడపు శ్రీనివాసరావు, పూషడపు ప్రవీణ్ సత్కరించి లడ్డూ అందచేశారు. అనంతరం స్వచ్ఛ సుందర చల్లపల్లి ఉద్యోగి బండి శ్రీనివాసరావు బహుకరించిన ఐదు కిలోల లడ్డూ బహిరంగ వేలంపాట నిర్వహించగా మెండు చింపయ్య కుమారుడు మెండు బాబీ లడ్డూ రూ.12,116లకు స్వంతం చేసుకున్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గణేశ్ మండపాల్లో శనివారం విశేష పూజలు నిర్వహించారు. వీరమ్మ తల్లి ఇంటివీధి సమీపాన బాల గణేశ్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సామూహిక దీపారాధన, కుంకు మార్చన భక్తి శ్రద్ధలతో జరిపించారు. గండిగుంట కాకాని నగర్లో గణేశ్ మండప జరిగిన పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అన్నసమారాధన ప్రారంభించారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, వార్డు సభ్యుడు వీరంకి పాండురంగారావు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

గుడివాడలో...

మోపిదేవిలో...

ప్రజాశక్తి-గుడివాడ : నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో స్థానిక టిడిపి కార్యాలయంలో 11వ రోజు రిలే నిరాహారదీక్షలను టిడిపి వాణిజ్యపు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న విభాగపు నాయకులకు పట్టణ, రూరల్, నందివాడ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసి రావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివ, నాయకులు షయ్యద్ జబీన్, సింగవరపు ప్రభాకర్, రెడ్డి షమ్ముఖ, పరిశే వెంకటేశ్వరరావు, తిరివీధుల సబ్బారావు, యెక్కల మణిదీప్, నిరెళ్ల శేషుకుమార్, సుశ్రీపు భాస్కరరావు, తాళ్ల శ్రీధర్, ఎస్.నారేద్ర, కొల్లిపర పవన్, పేరూరి సీతారాం, మునగా గంగాధరరావు, చింతల ప్రసాద్, పట్టపు చిన్నా, ముదాల సురేష్, తేనేల ఏడుకొండలు, మజ్జాడ నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని, అణచివేత నుంచి పుట్టే ప్రతిఘటన అత్యంత తీవ్రంగా ఉంటుందని, దాని ప్రభావానికి వైసీపీ ప్రభుత్వం తుడిచి పెట్టుకుని పోతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని మోపిదేవిలో టిడిపి నాయకులతో కలిసి సాక్షి దినపత్రిక ప్రతులు, చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసు బనాయించిన ఎఫ్ఐఆర్ కాపీలను శనివారం దగ్ధం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబును కేవలం ఆరోపణలతో అరెస్టు చేయించి ఇప్పటికీ ఎలాంటి ఆధారాలు చూపని జగన్ ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న నిరసన తట్టుకోలేక నిత్యం తాను, తన మంత్రులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ రావు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి ఎంపీటీసీ కొమ్ము పవన్ కుమార్, జగదీష్, నాగేశ్వరావు, రాజేష్, పాండు నాగమయ్య, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 11 రోజుకు చేరుకున్నాయి. శనివారం నియోజకవర్గంలోని టిడిపి జనసేన పార్టీలకు చెందిన సర్పంచులు దీక్షల్లో పాల్గొన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి దీక్షల్లో పాల్గొన్న వారికి దండలు వేసి దీక్షలు ప్రారంభించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు బుద్ధ ప్రసాద్ తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశీల స్వర్ణలత జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషబాబు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మండలి ఉదయభాస్కర్, ముప్పలనేని రవి, పంప్రాజు, లంకమ్మ ప్రసాద్, పులిమెట్ల ఏసుబాబు, పైడిపాముల కృష్ణకుమారి, దున్న రాజేష్, తప్పలపూడి గంగాభవాని తదితరులు దీక్షలో పాల్గొన్నారు

తెలుగుదేశం, జనసేన ర్యాలీ

ప్రజాశక్తి ఘంటసాల : చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, కృష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నల్ల బ్యాడ్జీలతో ధరించి బస్టాండ్ నుంచి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి నాయకులు తుమ్మల చౌదరి బాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ :** చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి, రిమాండ్కు పంపటం అత్యంత దుర్మార్గమని రాష్ట్ర సాగునీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగన్నగూడెం కూడలిలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దేవరకొండ వెంకటేశ్వరరావు, దేవరకొండ గణేష్, దేవరకొండ రాంబాబు, దేవరకొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఘంటసాలలో..

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నేటి నుండి 'స్వచ్ఛ విజయవాడ' ఫొటోగ్రఫీ కాంటెస్ట్

ప్రజాశక్తి-విజయవాడ : ఫొటో గ్రఫీ సందేశాలు, భావోద్వేగాలను తెలిపేందుకు ఫొటోగ్రఫీ కాంటెస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 లో భాగాంగా ఫొటోగ్రఫి కాంటెస్ట్ పోస్టర్‌ను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర అధికారులతో కలిసి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ తన చాంబర్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ 26 వరకు వారి పేర్లను స్కాన్ ద క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 29 వరకు కాంటెస్ట్ జరుగుతాయన్నారు. ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0, ఫోటోగ్రఫీ కాంటెస్ట్ పట్ల అనేక మంది పొటోగ్రాఫర్స్ వారి ఉత్సాహాన్ని వ్యక్తం చేశారన్నారు. విఎంసి నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ముఖ్య అంశంగా స్వచ్ఛ విజయవాడ అయినప్పటికీ, ఫొటోగ్రఫి పోటిలో ప్లాస్టిక్ ప్రభావం, చెత్త ప్రభావం, ఇన్ స్టగ్రమ్ పోస్ట్, ఇన్ స్టగ్రమ్ రీల్‌తో పరిశుభ్ర పరచక ముందు/తర్వాత, పరిశుభ్రమైన స్వచ్ఛ విజయవాడ కోసం మీ కషి మీద ఒక 30 సెకనులు రీల్, 1 నిముషం మించకుండా ప్రజలకు ఉపయోగపడే సందేశాత్మక వీడియోలు) తీసి విజయవాడ నగరపాలక సంస్థ వారికి పంపాలని మేయర్, కమిషనర్ కోరారు.

ఆదివారం పూర్తి సెలవు ఇవ్వాలి : సిపిఎం

కార్మికులతో మాట్లాడుతున్న సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మున్సిపల్ కార్మికులకు ఆదివారం పూర్తి సెలవు ఇవ్వాలని సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. శనివారం వన్‌టౌన్, గాంధీ పార్క్ మలేరియా సెక్షన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో గేట్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. ఆప్కాస్ కార్మికులకు ఆపివేసిన సంక్షేమ పథకాలు విడుదల చేయాలన్నారు.

వైద్యంకోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 38వ డివి జన్‌లో నివశిస్తున్న షేక్ యూనిస్‌కి ఆరోగ్యం బాగోలేదని స్థానిక జనసేన పార్టీ నాయకులు తమ్మిన లీలా కరుణాకర్, ధారా రాంబాబు, గన్ను శంకర్ ద్వారా తెలుసుకున్న జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మానవతా దక్పథంతో తన వంతు సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అంద చేశారు. త్వరగా కోలుకోవాలని యూనిస్‌కు ధైర్యం చెప్పారు.

పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - తిరువూరు : వర్షాకాలంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పట్టణ వ్యాప్తంగా కాలువల్లో పూడికతీత పనులు, మురుగు నీటి పారుదలకు, దోమల వ్యాప్తి నిర్మూలన వంటి వివిధ అంశాలపై ప్రత్యేక దష్టి సారించినట్లు తిరువూరు నగర పంచాయతీ కమిషనర్ బాలకష్ణ తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 1వ వార్డు ప్రధాన ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు చేస్తున్న పనులను శనివారం ఉదయం అయన పరిశీలించారు. తడి, పొడి చెత్తను వాహనాల ద్వారా ఇళ్ల నుంచి మాత్రమే సేకరించాలని, వీధుల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి స్థానికులను హెచ్చరించాలని కమిషనర్ పారిశుధ్య శానిటరీ మేస్త్రులకు సూచించారు. డ్రయినేజీలలో పూడికను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, దోమల వ్యాప్తి లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

హామీలు విస్మరణ

అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పాలకవర్గాల పదవి కాలం నెలల దశలోకి చేరుకుంది. విజయవాడ నగరపాలక సంస్థ పాలకవర్గం కూడా అధికారం చేపట్టి సగం కాలం పూర్తి చేసుకుంది. కానీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు, ఇతర వృత్తుల వారి సమస్యలు మాత్రం నేటికీ ఎదురు చూస్తూనే ఉన్నాయి. రాష్ట్ర సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను ప్రతిపక్షంలో ఉండి, ఆనాడు చేసిన పాదయాత్ర సందర్భంగా ఆయా తరగతుల ప్రజలు, ఉద్యోగ, కార్మికుల సమస్యలు తెలుసుకొని ఎంతో చలించిపోయానని, తాను అధికారంలోకి వచ్చిన మొదటి అర్ధ సంవత్సరంలోపులోనే తాను తాను విన్న, తాను కన్న సమస్యలన్నింటికీ పరిష్కరిస్తానని....తనకు ఒక్క సారి ఛాన్స్ ఇవ్వండని ప్రజల ఓట్లతో గద్దెనెక్కి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయింది. అయినా ఆయా రంగాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా, అధిక భారాలతో చేసే వృత్తులు కూడా దెబ్బతిని కార్మికుల జీవనోపాధి కూడా కష్టంగా తయారైంది.

మృత్యుఘోష ప్రభుత్వానికి పట్టదా...?

విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలో భవన నిర్మాణ రంగం అత్యంత కీలకమైనది. దానిలో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి కడుదయనీయంగా తయారయింది. కార్మికుల సంక్షేమ బోర్డు నిర్వీర్యం కావడం, పెండింగ్ క్లయిమ్‌లు పరిష్కారం కాకపోవడం, మెటీరియల్ ధరలు అమాంతంగా రెండింతలు పెరిగిపోవడం, పనులు తగ్గిపోవడం తదితర అనేక సమస్యలతో భవన నిర్మాణ కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆయా రాజకీయపక్షాలు, ఆయా సంఘాలు, భవన నిర్మాణ కార్మికులతో శుక్రవారం స్థానిక బాలోత్సవ్ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించి, పలు అంశాలపై చర్చించిన జిల్లా నాయకత్వం, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకున్నారు. ఆ సమావేశంలో వచ్చిన పలు అంశాలను పరిశీలిస్తే ప్రధానంగా ప్రభుత్వ విధానాల కారణంగా భవన నిర్మాణ రంగం కుదేలైందని, దానిలో పని చేస్తున్న కార్మికులకు పనులు లేకుండా పోయిందని, కార్మికుల కుటుంబాలు గడవటం కష్టంగా తయారయిందని, తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలకు వెళ్లక తప్పదని కార్మికులు, యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు లక్షా 50 వేల మంది ఈ వృత్తినే ఆధారం చేసుకొని జీవిస్తుంటారు. ఒక్క విజయవాడ నగరంలోనే దాదాపుగా 60 వేల మంది వరకు పని చేస్తున్నారు. ఈ రంగానికి అనుసంధానంగా 26 రకాల వృత్తులు ఆధారపడి నడుస్తుంటాయి. ఇసుక, సిమెంట్, కంకరు, ట్రాన్స్‌పోర్టు, బల్లలు, తదితర అనేక రకాల వృత్తులు దీనికి అనుబంధంగా ఉంటాయి. గతంలో టన్ను ఇసుక అన్నీ కలుపుకొని రూ.400 వరకు ఉంటే...నేడది ఏకంగా వెయ్యి రూపాయిలైంది. ట్రాక్టర్ ఇసుక ఆరువేలయింది. సిమెంట్ కూడా ఇదే రీతిలో ధర పెరిగిపోయింది. ఈ రంగానికి వినియోగించే మెటీరియల్స్ ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం, సిమెంట్, ఇతర మెటీరియల్స్ విక్రయించే సిండికేట్ల వాళ్ల ఇష్టానికి వదిలేసిన కారణంగా అమాంతంగా ధరలు పెరిగిపోయాయి. దీంతో నిర్మాణ రంగం స్తంభించినట్లయింది. సుమారు 30 నుంచి 35 శాతం వరకు పని పోయిందని కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. చేసిన అప్పులు తీర్చలేక, కుటుంబాలు గడవక ఇటీవల కాలంలో 15 మంది వరకు జిల్లాలో మృత్యువాత పడగా, పని ప్రదేశాల్లో ప్రమాద వశాత్తు పడి మరో 30 మందికి పైగా కార్మికులు అంగవైకల్యంతో ఇళ్లకే పరిమితం అయ్యి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూనియన్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. సర్క్యులర్ నెంబర్ 1214ను విడుదల చేసిన ప్రభుత్వం జీఓ నెంబర్ 17ను తీసుకొచ్చి కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న రూ. 2,700 కోట్లలో రూ.1100 కోట్లను తీసి పవర్‌ఫైనాన్స్‌కు మళ్లించింది. ఈ ప్రభావం వల్ల రూ.120 కోట్ల వరకు ఎన్‌టిఆర్ జిల్లాపై కూడా పడింది. ప్రస్తుతం కనీసంగా కార్మికుడు మృతి చెందితే మట్టి ఖర్చులు కూడా ఇచ్చే పరిస్థితి కార్మికశాఖ వద్ద లేదు. ఇదే మట్టి ఖర్చుల కింద గతంలో రూ.20 వేలు ఇచ్చేవారు. కానీ నేడు "నవరత్నాల'ను అమలు చేస్తున్నామనే పేరుతో మట్టిఖర్చులు తీసివేశారు. యాక్సిడెంట్ అయ్యి మృతి చెందితే రూ.ఐదు లక్షలు, సహజమరణానికి రూ. 80 వేలు, డెలివరీకి రూ.20 వేలు ఇలా అనేక రూపాల్లో కార్మికులు కోల్పోతున్న పరిస్థితి తయారయిందని కార్మికులు వాపోతున్నారు.

మునిసిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు పిలుపు

పర్మినెంట్ ఏమో కానీ ...కనీసంగా ఫుల్‌డే సెలవు కూడా మంజూరు చేయలేదని విజయవాడ నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఆప్కాస్ కార్మికులు శనివారం విఎంసి ప్రధాన కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేసి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించి, న్యాయమైన సమస్యలతోపాటు సెలవు మంజూరు చేయకపోతే వచ్చే నెల 9 నుంచి నిరవధిక సమ్మెకు దిగాల్సి వస్తుందని యూనియన్ నేతలు అల్టిమేటం జారీ చేశారు.

- రాజు

'జిపిఎస్'పై ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుండా జిపిఎస్‌ను తీసి రావటాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తిరువూరు తహాశీల్దార్ కార్యాలయం ముందు శనివారం ఆందోళన చేశారు. **జగ్గయ్యపేట :** ఫ్యాప్టో (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) పిలుపు మేరకు జగ్గయ్యపేట ఫ్యాప్టో ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వం ఏకపక్షంగా జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) విధానంపై ఆర్డినెన్స్ తీసుకురావటాన్ని నిరసిస్తూ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుచూ పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహాశీల్దార్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పాల్గొని ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో యం కష్ణయ్య, చిత్రాల వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. **మైలవరం :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో గ్యారెంటీ పెన్షన్ స్కీమును ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం ఫ్యాప్టో, ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సయ్యద్ ఖాసీం, ఫ్యాప్టో నాయకులు వసంతరావు, సురేష్, ఎం.శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి, వి.నరేంద్ర, గంగరాజు, జి.రోశయ్య, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. **నందిగామ :** జిపిఎస్‌పై ఆర్డినెన్స్ తీసుకురావటాన్ని నిరసిస్తూ శనివారం నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్ద ఉపదేశ సంఘాల నాయకులు ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయులు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ర్యాలీగా నందిగామ ఆర్డీవో కార్యాలయం కేంద్రం వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. ఉపాధ్యాయ నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, బత్తిన అరుణ్ కిషోర్, మద్దినేని నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తన పాదయాత్రలో తాను అధికారంలో రాగానే వారం రోజుల్లో సిపిఎస్ ను రద్దు చేస్తానని చెప్పి ఉద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. జిపిఎస్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పదవీ విరమణ అనంతరం ఏమి ప్రయోజనాలు కలుగుతాయో కూడా సరిగా వివరించకుండా ఆర్డీఎస్ తీసుకురాటం సరైన చర్య కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిపిఎస్, జిపిఎస్ కాకుండా ఉద్యోగులకు మేలు చేసే ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెలగ శ్రీనివాస్ రావు, రాజు మద్దతు తెలిపారు. అనంతరం మండల డిప్యూటీ తహాశీల్దార్ రెబకారాణికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరువూరులో..

జగ్గయ్యపేటలో

మైలవరంలో..

ఉత్సాహంగా శారద ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శారద విద్యా సంస్థల" ప్రెషర్స్ " వేడుకలు లబ్బీపేటలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో శనివారం కోలాహలంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇస్రో శాస్త్రవేత్త పి.సునీల్, వైఎస్ఆర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ర్యాంప్‌పై హొయలొలికిస్తూ వాక్ చేశారు. విద్యార్థులు తమ సంగీత పరికరాలతో వినసొంపైన సంగీతం వాయిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం శారద విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి మాట్లాడుతూ ప్రస్తుత విద్యాబోధనకు అనుగుణంగా విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగిస్తూ నిబద్ధతతో చదవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, భావవ్యక్తీకరణ, వివిధ నైపుణ్యాలు కలిగి ఉంటే భవిష్యత్తులో బాగా రాణిస్తారన్నారు. విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకా ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లో కూడా ఉండాలన్నదే తమ కళాశాల లక్ష్యం అన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ జివి.రావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు విద్యలో మాత్రమే కాకా విభిన్న అంశాలలో ముందుండాలని ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. కళాశాల చైర్మన్ వై.రమేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.